


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు 11


## విద్యార్థులు ఉన్నత శిఖరాలు

# అధిరోహించాలి

### ప్రభుత్వ పాఠశాల్లో ఫర్నిచర్, శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః విద్యార్థి దశ నుంచే లక్ష్య సాధన కు కృషి చేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహంచవచ్చని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) ఇటల రాజేందర్ అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలాజీనగర్, జవహర్‌నగర్ పాఠశాలల్లో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) మహిత ఎన్‌జిఓ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన బెంచీలు(పర్నిచర్), ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను నియోజకవర్గ ఇంచార్జి ఎనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు బద్ది శ్రీనివాస్, పటోళ్ల విక్రంరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, ఓబిసి మోర్చ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు కావలి మహేందర్‌యాదవ్‌లతో కలిసి ఆయన ప్రారంభిం చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడు తూ...విద్యార్థుల ందరూ తమ లక్ష్యాలను ఎంచుకొని చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి చదువే పెద్ద ఆస్తి అని, చదువుతో ఈసమాజంలో అన్నింటిని సాధించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడాలని, విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావలన్నారు. పాఠశాలలకు శుద్దజల కేంద్రం , పర్నిచర్‌ను ఏర్పాటు చేయించిన బిపిసిఎల్, మహిత ఎన్‌జిఓ ప్రతినిధులను అభినందించారు. ఈకార్యక్రమంలో కమిషనర్ వసంత, పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఆపార్టీ అధ్యక్షులు కమల్, సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్, సంతోష్‌గుప్త, రంగుల శంకర్, పుణ్యారాజు, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌ముదిరాజ్, రాహుల్, శ్రవణ్, లిఖిత లక్ష్మిరెడ్డి, రాజేశ్వరి, మాధవి తదితరులు పాల్గోన్నారు.

## డిఫెన్స్ భూములపై పూర్తి నివేదికను

# వారం రోజుల్లో అందించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో గుర్తించిన డిఫెన్స్ ల్యాండ్స్‌కు సంబంధించిన పూర్తి నివేదికలను వారం రోజుల్లో అందించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో ఏమ్మెల్యేలు కౌసర్‌మోహియుద్దీన్,మాజీద్ హుస్సేన్,ఏమ్మెల్సీ రహమత్ బేగ్‌లతోకల్సి జిల్లా పరిధిలోని ఆసిఫ్‌నగర్,గోల్కొండ,నాంపల్లి,షేక్‌పేట్ మండలాల్లో గుర్తించిన డిఫెన్స్ భూములపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిఫెన్స్ భూము ల్లో నిరుపేదలు నివాసముంటున్నందున ప్రభుత్వం 2022 సంవత్స రంలో ఉత్తర్వులలకు మేరకు వివిధ మండలాల్లోని నాలుగు ప్రాంతాల్లోని ఐదు ప్రదేశాలకు సంబంధించిన నివేదికనలు వారంలో అందించాలని ఆమె సూచించారు. సంబంధిత అధికారులపై డిఫెన్స్ అధికారులతో చర్చించడం జరుగుతుందని,ఇప్పటికే అన్ని ప్రదేశాలనుంచి దరఖాస్తులు అందాయని,అట్టి డిఫెన్స్ భూములపై వారంలో వాల్యువేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి, హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ,పి. సాయిరాం, పర్యవేక్షకులు ప్రవీణ్‌కుమా ర్‌తోపాటు పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కళలు, సంస్కృతిని కాపాడుకునేందుకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు
- భక్తిభావం రసజ్ఞం
- శ్రీరామ కథా సౌరభం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : కళలు సంస్కృతి ని కాపాడు కునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి తెలంగాణ అధ్య క్షులు ఎన్. రామచంద్రరావు అ న్నారు. ప్రాచీన ఇతిహాస ఆది కావ్యం శ్రీమద్రామ యణం లోని వివిధ ఘట్టాలను కూచిపూ డి నృ త్యాంశాలుగా ప్రదర్శించి భక్తిభా వన్ని చాటిచెప్పారని ఆయ న ప్రశంసించారు. శుక్రవారం భా రతీయ విద్యాభవన్ లో పద్మశ్రీ డాక్టర్ జి.పద్మజారెడ్డి

మిగతా 2లో

## అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

### ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యంతో ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీ లో రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నిర్మిస్తున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను,ఆర్ సిసి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం నాల విస్తరణ నిర్మాణం పనులకు కార్పొరేటర్లు

మిగతా 2లో

# రిజర్వేషన్లు కోల్పోతున్న మాల సామాజిక వర్గం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల మీద కక్షగట్టి, కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు మాలలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నాడని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నేతలు ఆవేదన చెందారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ గ్రేటర్ చైర్మన్ బేర బాలకిషన్, జేఏసీ గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్ లతో కలిసి రాష్ట్ర జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ఏకపక్ష నిర్ణయం ద్వారా ఈ ఐదు నెలల్లో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో తీవ్ర నష్టం జరిగిందన్నారు. గ్రూప్ త్రీ లో ఉన్న 26 కులాలు, గ్రూప్ వన్ లో ఉన్న 15 కులాలు తీవ్ర ఆవేదనలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులు నోరు ఎత్తకపోవడం సరికాదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని రిజర్వేషన్లు మరో రెండు శాతం, 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లనీ పెంచేలా మీరు ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే మాలలు మీ ఇండ్లను ముట్టడించి ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రేపు జరిగే అసెంబ్లీలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రితో మాట్లాడాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాల యూత్ అధ్యక్షులు డాక్టర్ నూకమల్ల వీరస్వామి, మంత్రి నరసింహయ్య ,బి వీరస్వామి, మాదాసు రాహుల్, నామా సైదులు, కొప్పుల అర్జున్, షేక్పేట సత్యనారాయణ , బాలకృష్ణ, గోపి ,సత్యనారాయణ ఇతర మాల నేతలు పాల్గొన్నారు

# కళలు, సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మొదటి పేజి తరువాయి :**నిర్వహిస్తున్న ప్రణవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి అకాడమీ సంస్థ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ప్రముఖ నాట్యగురు డాక్టర్ జి.పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో శిష్య బృందం ప్రదర్శించిన రామకథా సౌరభం విశేషంగా ఆకట్టుకుంది. ఆయా ఘట్టాలకు అనుగుణంగా ఐదుగురు శ్రీరాముడు పాత్రను పోషించగా మరో ఐదుగురు నర్తకులు సీత పాత్రను ధరించి అలరించారు. దాదాపు 110 మందకి పైగా శిష్యులు ఆయా కీర్తనలు పాటలకు అనుగుణంగా చక్కగా లయాత్మకంగా కూచిపూడి శైలిలో రామాయణం కళ్ళకు కట్టేలా ప్రదర్శించారు. రామాయణం శ్రీరాముని జీవితం, సీతా స్వయంవరం, సీతా రాముల కళ్యాణం, వనవాసం, సీతా అపహరణం, రామ రావణ యుద్ధం, రాముడి పట్టాభిషేకం ఇలా రామాయణం అంతా ఆయా నృత్య కళాకారులు ప్రదర్శించిన తీరు చూడ ముచ్చటగా సాగింది. రామాయణ ధర్మం, ప్రవర్తనా విధానాలు, మానవ సంబంధాలు, నీతి నిజాయితీ, త్యాగాలు ప్రేక్షకులకు స్ఫూర్తినిచ్చాయి. పద్మజారెడ్డి అద్భుతమైన నృత్య దర్శకత్వం కీర్తనల కూర్పు, చక్కటి ఆహార్యం రంగోద్దీపనం వెరసి రామాయణం వైభవంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, ఆంధ్రప్రదేశ్ ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రేఖా రాణి, తెలుగు యూనివర్సిటీ అకాడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వనజా ఉదయ్ ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ దీపారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు రాజశేఖర్ రెడ్డి, మిసెస్ ఇండియా సుష్మ ముప్పిడి, మదన్ మోహన్ రెడ్డి (న్యూ ఢిల్లీ), డా. మహ్మద్ రఫీ, మినిస్ట్రీ డిఫెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ రెడ్డి, జి. శ్రీనివాసరెడ్డి, జి. ప్రణవ్ రెడ్డి తదితరులు పాల్గొని పద్మజారెడ్డిని అభినందించి వారి శిష్యులను ప్రశంసించారు. కనుల పండువగా సీతా రాముల కళ్యాణం, చరితం ప్రదర్శించారని, రామాయణం మొత్తం రెండు గంటల్లో ఒక దృశ్య కావ్యంలా ప్రదర్శించడం పద్మజారెడ్డికే సాధ్యం అంటూ అభినందించారు. నాట్య గురువు పద్మజా రెడ్డిని సత్కరించారు. శిష్యులకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు.

# అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**మొదటి పేజి తరువాయి :** మంజుల రఘునాథ్ రెడ్డి , ఉప్పలపాటి శ్రీకాంత్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, నాల విస్తరణ పై ప్రణాళికలు రూపొందించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో రాజీ పడకూడదని పనుల్లో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, స్థానిక కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# బ్లైండ్ స్కూల్‌లో ఆశ చౌదరి పుట్టినరోజు వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ సినీ ఆర్టిస్ట్ ఆశ చౌదరి పుట్టినరోజు వేడుకలు బ్లైండ్ విద్యార్థుల మధ్య చేసుకున్నారు. శుక్రవారం బేగంపేట లో గల దేవనార్ స్కూల్ ఆఫ్ బిసినెస్ స్కూల్ లో 500 మంది విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి అందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. కొందరు పిల్లలకు ఆశ స్వయంగా తినిపించారు. ప్రతి ఏడు ఇలా ఇక్కడకు వచ్చి విద్యార్థుల మధ్య సెలబ్రేషన్ చేసుకోవడం పై స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల మధ్య పుట్టినరోజు వేడులకు నిర్వహించడం ఆనందంగా ఉందని ఆశ చౌదరి ఏర్లొన్నారు.

## కోచ్ వీరబాబు ఆధ్వర్యంలో నేషనల్ ఫెన్సింగ్ పోటీల్లో

# మెరిసిన బీసీ గురుకుల విద్యార్థులు

చందానగర్ జోన్ న్యూస్ :నేషనల్ ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లిలోని మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్%-%17 పోటీల్లో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. ఈ పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థులు 11 మంది పాల్గొనగా, సురేఖ వెండి పతకం, రాణి కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కోచ్ వీరబాబు శిక్షణలో విద్యార్థులు సాధించిన విజయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. క్రీడా ప్రపంచానికి తెలంగాణ వేదిక కావాలి అన్న ప్రభుత్వ ఆలోచనను



బీసీ గురుకుల విద్యార్థులు ఆచరణలో పెడుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తి, ప్రతిభకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రాబోయే జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పతక విజేతలను అభినందిస్తూ బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీ తిరుపతి, కీసరా స్కూల్ ప్రిన్సిపాల్ రాములు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

# లైబ్రరీలో సందడి! !



సిటీ సెంట్రల్ లైబ్రరీ లో వినాయక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో పి.పద్మజ కార్యదర్శి అవినాష్ శాస్త్రి వెంకటేశ్వర్ రెడ్డి అశోక్ రాజేష్ యాదమ్మ మహేశ్వరి రేణుక రెడ్డెమ్మ ఉమా కవిత పాల్గొన్నారు
**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**




మూసా పేట లోని పంచశీల స్కూల్ లో శుక్రవారం తెలుగు బాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి, తెలుగు తల్లి వేషాధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కార్పొండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు బాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గణపతి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు శుక్రవారం శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములోని ఉపలయముగా యున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయములో మూల విరాట్టుకు అభిషేక అనంతరము శ్రీ హరిద్ర గణపతి అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు......
**కర్మన్‌ఘాట్, మేజర్ న్యూస్**

## మధురానగర్ బి-బ్లాకు గణేశునికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ బీ-బ్లాకులో నవయుగ నాగ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో కొలువైన గణనాథునికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ శ్రీకాంత్‌రెడ్డి తదితరులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, స్థానిక మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్షికోత్సవం నేడు - భువన రాధ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బహుగల గాయని బహు భాషా గాయని శ్రీమతి డాక్టర్ భువన రాధ వారి ఆధ్వర్యంలో స్వర ఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవసమితి 30నత్యాగరాయ గాన సభ, గుండవరపు హనుమంతరావు హాల్లో వారి 97వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆగస్టు 15వ తారీఖున 2020 సంవత్సరం లో వారు ఈ సంస్థని స్థాపించి ఇప్పటికీ ఐదు వసంతాలు దిగ్విజయంగా ముగించుకొని ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భంలో వారు నిర్వహించే సంగీత విభావరిలో అనేకమంది గాయనీ గాయకులు పాల్గొని ఈ ప్రోగ్రాం ని అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి సంసిద్ధులు అయ్యారుఅలాగే డాక్టర్ ఏ.యస్. సోమయాజులు రాక్ స్టార్ ఎస్.పి.బి సేవారత్న బిరుదాంకితులు పద్మభువన రాగాలు సంస్థ ఫౌండర్ ఆగస్టు 15/ 2024 తారీఖున ప్రారంభోత్సవం చేసి దిగ్విజయంగా ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో ఇందులో పాల్గొంటున్న ముఖ్య అతిథులు, గాయనీ గాయకులకు అభినందనలు. ఈ కార్యక్రమంలో సంగీత విభావరిలో ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్న వారు శ్రీమతి కమలాశాస్త్రీ , శ్రీమతి డాక్టర్ పివిపి అంజనీకుమారి శ్రీమతి డాక్టర్ ఇందిరా శ్రీమతి వి అపర్ణ రెడ్డి శ్రీమతి వై సాయి పావని శ్రీమాన్ టీవీఎస్ రావు శ్రీ కొండపల్లి భార్గవ్ రామ్ డాక్టర్ అల్లూరి విల్సన్ డాక్టర్ ముసాఆలీ ఖాన్ డాక్టర్ సిహెచ్ త్రినాధ రావు డాక్టర్ మూర్తి శ్రీరామ్ డాక్టర్ సాయికుమార్ పిల్లారి శెట్టి శ్రీ కే. వెంకట్రావు శ్రీమతి డాక్టర్ అర్చన ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు అలాగే ఈ సంస్థ యొక్క కార్యవర్గం సభ్యులు డాక్టర్ భువన రాధా డాక్టర్ సోమయాజులు జూనియర్ బాలు నాగశివరామ్ డాక్టర్ కె ఎస్ వి ఎల్ ప్రసాద్ శ్రీమతి అమృతవల్లి శ్రీ వినయ్ కుమార్ శ్రీ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో వారి చేయూతని అందిస్తూ ముందుకు నడిపిస్తున్నారు అలాగే సంగీత విభావరిలో పాల్గొంటున్న గాయని మణులు శ్రీమతి పి జయలక్ష్మి గారు శ్రీమతి మంజుల గారు శ్రీమతి సులక్షణ గారు శ్రీమతి రాజ్యలక్ష్మి గారు శ్రీమతి సరోజ గారు శ్రీమతి స్వాతి గారు శ్రీమతి చిత్ర చందు గారు శ్రీమతి పార్వతి గారు శ్రీమతి సత్యవేణి గారు శ్రీమతి పద్మ గారు శ్రీమతి వెంకటలక్ష్మి గారు శ్రీమతి అంజనీ దేవి గారు శ్రీమతి రామా గారు శ్రీమతి నాగరత్నం గారు శ్రీమతి కావ్యగారు తమ పాటలతో అలరించనున్నారు వారికి సహకారాన్ని అందిస్తున్న గాయకులు శ్రీ రాజేష్ శ్రీ శంకర్ గారు శ్రీ అరవింద్ శ్రీ జంగయ్య శ్రీ చిన్న రాజు శ్రీ మధుసూదన్ శ్రీ శ్రావణ్ కుమార్ శ్రీ విజయభారత్ శ్రీ ఎంఎల్ రాజు శ్రీ సుబ్బారావు శ్రీ శ్రీనివాస్ అలాగే ఈ సంగీత విభావరికి తమ వంతు సహకారంగా ఎప్పటినుంచో ఈ సంస్థకు ఒక మణిపూసగా మమేకమైన సిరిమల్లే శ్రీమతి ఉషా మల్లాది గారు వారి కరవకే సహకారాన్ని అందిస్తున్నారు వీరందరికీ సగౌరవంగా ఆహ్వానం పలుకుతూ ఈ సంస్థ ఈరోజు కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుకోవాలని ఆశిస్తూ ఈ సంస్థ పట్ల అందరూ అందిస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతాభివాదములు తెలియజేసు కుంటు... ఈ సంస్థ మున్ముందు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగిపోవాలని సహకరిస్తున్నా,సహకరించిన వారాందరికీ అభినందనలు, ఆశీస్సులు తెలియచేయాలని ఈ సంస్థ కోరుతుందని నిర్వాహకులు తెలిపారు

## వినాయక్ నగర్ డివిజన్‌లో పెండింగ్ వర్క్స్ ప్రారంభించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో పెండింగ్ వర్క్స్ కు నిధులు కేటాయించి వెంటనే ఆ పనులు ప్రారంభించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు శనివారం ఆమె, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలసి వివివిధ సమస్యలను ఆయ న దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ పనులు ప్రారంభానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆమె వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సంతోషిమానగర్ చౌరస్తా నుండి చంద్రగిరి కాలనీ వరకు కొత్త సీసీ రోడ్ వేయాలని, కాకతీయనగర్ యపీహెచ్ స్కూల్ నుండి గౌరీశంకర్ అపార్ట్ మెంట్ వరకు, వినాయక నగర్ సబ్ లైన్స్, సూర్యనగర్ లో బాక్స్ డ్రైన్, ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హాల్, ఆనంద్ బాగ్ బ్రిడ్జికి పెయింటింగ్, వెస్ట్ కాకతీయనగర్, బండచెరువులో సిల్ట్ తీసివేత, వాజ్ పేయిన గర్ కమ్యూనిటీ హాల్, వినాయక్ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల ప్రారంభా నికి నిధులు శాంక్షన్ చేయాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మంగేష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు జ్యోతిర్మయి, గోపాల్, సాయి సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి డీసీ జకీయా సుల్తానాను కలిసిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకీయా సుల్తానాను శుక్రవారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి మర్యాద పూర్వకంగా కలసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ గా జకీయా సుల్తానా బాధ్యతలు తీసుకున్న సమయంలో తాను విదేశాల్లో ఉండటం వల్ల కలవలేక పోయానన్నారు. ఈ రోజు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసిన ట్లు చెప్పారు. అదే విధంగా వినాయక్ నగర్ డివిజన్ లోని వివిధ కాలనీలు, మురికి వాడ లలో నెలకున్న సమస్యలను డీసీ జకియా సుల్తానా దృష్టికి తీసుకుని వెళ్ళగా,ఆమె సానుకూలంగా స్పందించారని, ఆయా సమ స్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులను ఆదేశించా రని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మంగేష్ కుమార్, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు జ్యోతిర్మయి,గోపాల్, సాయిసురేష్, ప్రవీణ్ పాల్గొన్నారు

# నిమజ్జనానికి తరలిన గణనాధులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా మల్కాజిగిరిలోని పలు వురు భక్తులు తమ ఇళ్లలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను ప్రత్యేక పూజల అనంతరం చెరువులలో నిమజ్జనా నికి తరలించారు. శుక్రవారం బండ చెరువు వద్ద పాత మల్కాజి గిరికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు శోభన్ బాబు ముదిరాజ్,ప్రియాంక, రామ్ చరణ్ తేజ్, సుశాంత్, సుమంత్, సుజి త్, నితిన్ కుమార్ తదితరులు పాలతో గణపతిని నిమజ్జనం చేశారు.



## బీజేఆర్ నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమా ర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమ కాలనీలో వినాయక మండపాలు ఏర్పాటు చేసిన పలు వీధుల్లో ఇటీవల ట్రాన్స్ కో సిబ్బంది చెట్ల కొమ్మలను నరికి రోడ్డు మధ్య లోనే వదలి వేసి వెళ్ళారని తెలిపారు. దీంతో భక్తులకు, స్థానికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బం దిగా మారిందని, వెంటనే రోడ్డు మధ్యలో పడే సిన చెట్ల కొమ్మలు తొలగింపుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. కాలనీలో రోడ్డు అంతా గుంతలతో అధ్వాన్నంగా మారిందని, ప్యాచ్ వర్క్ చేయించాలన్నారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సంబంధిత అధికారులతో మాట్లాడి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మేనేజర్ మహే శ్వరి, వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, ఎలక్ట్రికల్ లైన్ మెన్ బాబు, కాంగ్రెస్ సీనియ ర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, ఆంటోనీ, హర్ష, మింటు, ఉమా మహేశ్వర రావు,వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వేడుక..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయ రహత్ కర్ డిల్లీ లోని తన నివాసం లో వినాయక చవితి పండుగ ఆనందంగా జరుపుకున్నారు. ఈ పండుగ కు జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి హాజరు అయ్యారు

## విజయమార్గం చూపించే విఘ్నేశ్వరుడి కరుణ అందరిపై ఉండాలి

### బాలాపూర్ తాసిల్దార్ ఇంద్రాదేవి కుటుంబ సమేతంగా దర్శనం

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29):విఘ్నాలను తొలగించే వినాయకుడికి అపూర్వ నీరాజనం, విజయమార్గం చూపించే విఘ్నేశ్వ రుడి కరుణ అందరిపై ఉండాలని బాలుపూర్ తాసిల్దార్ ఇందిరా దేవి కోరుకున్నారు. బడంగ్ పేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని తెలం గాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుని పూజ సేవా సన్నిధిలో ఎమ్మార్వో ఇంద్రాదేవి కుటుంబ సమేతంగా శుక్రవారం పూజలు నిర్వహించి ఆ దేవదేవ ఆశీర్వాదాలు పొందారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి పలువురు తో కలిసి విచ్చేసిన అతిధులకు శాలువాలతో సత్కరించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE-CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. NO. 3399 OF 2025

Between:
Between:
BIRUDAVOLU KAVYA ...Plaintiff
AND
1 The Tahasildar, Ameerpet, Hyderabad.
2. All concerned
...Defendants No. 1 & 2

NOTICE

That the above named Plaintiff has filed the above said suit for Declaration of Legal Heir of deceased LATE. IRIGIREDDY VISHNU VARDHAN VENKATA who died on 10/05/2025 and the said matter have posted on 19-09-2025. If any person/s is having any claim or objection, then they may appear before the above said Horible Court on 19-09-2025 at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //

Sd/- RASURI SHIVARAJ
K.E. HARI PRASAD
Advocate,
Office at H.No.7-I-235/51,52, Prashanth Colony, Balkampet, Hyderabad,
Cell No. 9440790199

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం – కార్మికుల ఆర్థిక పురోభివృద్ధికి సహకరిద్దాం

- చేనేత వస్త్రాలు, హస్తకళలకు కాలనీల వాసుల నుంచి మంచి స్పందన
- ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు – వస్తువులు
- ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ – హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ సంస్కృతిలో చేనేత వస్త్రాలు, హస్త కళలకు, చేతి వృత్తులకు ఎంతో ప్రత్యేకత ఉంది. నాణ్యతకు, మన్నికకు పేరెన్నికగల వాటిపై భారతీయులకు రోజు రోజుకు మక్కువ పెరుగుతోంది. చేనేత కార్మికులు కుటుంబంతో సహా ఎంతో నైపుణ్యంతో తయారు చేసే వస్త్రాలు అందానికి, దర్పానికి ఎంతో దోహదపడతాయి. అలాంటి వస్త్ర ఉత్పత్తులకు కాలనీల వాసుల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. అందులో భాగంగానే మణికొండ షిరిడి సాయినగర్ కాలనీ ఆంధ్రా బ్యాంక్ దగ్గర రోడ్ నెంబర్ – 2లోని సుందర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ వస్త్ర ప్రియులతో సందడిగా మారింది. మేళాకు కాలనీల వాసులు ఎక్కువ సంఖ్యలో సందర్శించి తమకు నచ్చిన వస్త్రాలు, కళాకృతులను ఎంపిక చేసుకొని కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ప్రియుల నుంచి మేళాకు మంచి స్పందన వస్తుందని, మేళాలో మంగళగిరి,ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ శారీస్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర వస్తువులు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వినియోదారులకు మేళా అందుబాటులో ఉంటుందని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# కోఠిలోని వైద్య విధాన పరిషత్ ప్రాంగణంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించిన కె.శ్రీనివాసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.పి.ఎస్. పెన్షన్ వద్దు పాత పెన్షన్ విధానమే ముద్దు...... తెలంగాణ జె.ఏ.సి. పిలుపు మేరకు శుక్రవారం ఉదయం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ టి.ఎం.హెచ్.జి.ఓ. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసులు ప్రత్యేకంగా రాష్ట్ర కార్యదర్శి సునీల్‌రాజ్, టి.ఎన్.జి.ఓ. మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శి కిరణ్‌రెడ్డి,ఎం. సత్యనారాయణరెడ్డి,టి.ఎన్.జి.ఓ.డి.హెచ్.విభాగం కార్యదర్శి శ్రీహరి,నరసింహరెడ్డి,ప్రభాకర్‌లతోకల్సి ప్రాంగణంలో పోస్టర్‌ను ఆవిష్కరించి, ప్రత్యేకంగా గోడలకు పోస్టర్లను అంటించిసి.పి.ఎస్.మీద తమ నిరసనను వ్యక్తంచేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు ,టిఎన్‌జిఓ,టిఎన్‌జిఓ డిహెచ్ వింగ్ ప్రతినిధులు మాట్లాడుతూ సెప్టెంబరు,1వ తేదిన బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళ్యాణ మండపంలో నిర్వహించే "పాత పెన్షన్ సాధన సమితి తలపెట్టిన పాత పెన్షన్ సాధన పోరాట సభకు మెడికల్ అండ్ హెల్త్,టి.ఎన్.జి.ఓ.లు,ఇతర ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సభను దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి టి.జి.వో.,టిఎన్‌జివో కార్యవర్గ సభ్యులు ఇతర ఉద్యోగులతోకల్సి తమ తమ జిల్లా జె.ఏ.సి. నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# మొగుళ్ల రాజి రెడ్డికి జలమండలి కార్మికుల ఘన సన్మానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జలమండలిలో అధికార యూనియన్ బి.ఆర్.టి.యు పదేళ్ల కాలంలో కార్మికులను, ఉద్యోగులను పట్టించుకోలేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ) ట్రేడ్ యూనియన్స్ జేఏసీ ఛైర్మన్ మొగుళ్ల రాజి రెడ్డి దుయ్యబట్టారు. కార్మికులు ఎంతో నమ్మకంతో బి.ఆర్.టి.యు ను గెలిపిస్తే, ఆ యూనియన్ కనీసం ఒవర్ టైమ్ (ఒటి ) నష్టపరిహారం బకాయిలను కూడా ఇప్పించలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత, తాము కార్మికులకు, ఉద్యోగులకు అండగా నిలిచామని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి జూలై వరకు ఉన్న ఒటి నష్టపరిహార బకాయిలను మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ (హెచ్.ఎం,డబ్లు,ఎస్,ఎస్,బి) అన్ని డివిజన్ల కార్మికులు, ఉద్యోగులు,క్యూ. ఎ. టి విభాగంలో ఏడు కొత్త పోస్టులు మంజూరు కావడంతో పదోన్నతి పొందిన వారు కూడా హైదరాబాద్, నారాయణగూడ, ఐ.ఎన్. టి.యు.సి రాష్ట్ర కార్యాలయంలో మొగుళ్ల రాజిరెడ్డిని శుక్రవారం సన్మానించారు. ప్రభుత్వంతో మాట్లాడి తమకు రావాల్సిన ఒటి నష్టపరిహారం బకాయిలను చెల్లించేందుకు కృషి చేసిన రాజిరెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశంలో జలమండలిలోని కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఐ.ఎన్.టి.యు.సి బ్యానర్ కింద గుర్తింపు సంఘం ఎన్నికలలో పోటీ చేయాలని జేఏసీ స్టీరింగ్ కమిటీ నిర్ణయించిందని, జలమండలిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని కోరుతూ కార్మిక శాఖ, ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. ఇప్పటికే కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఇప్పటికే పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిందని, త్వరలోనే మరిన్ని సమస్యలను పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయని మొగుళ్ల రాజిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు జేఏసీ రాఘవేంద్ర రాజు, అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, బి.దేవేందర్, సైద్ అక్తర్ అలీ, బి.నర్సింగ్ రావు, బి.జయ్ రాజ్, బి.మహేష్ బి. సాయి చరణ్, నేతలు రామ్ చందర్, శంకర్ ప్రకాష్, మజారుద్దీన్, హాసిం, అజయ్ నాథ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గౌసేపాషా, మొగులయ్య, నర్సింగ్ రాజు, అశోక్, బి.మహేష్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో గణపతి పూజల వేడుక



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ఖైరతాబాద్‌లోని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. జోనల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమ వద్ద ప్రత్యేక పూజలు, హెూమం, ఆరతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అదనపు కమిషనర్ శ్రీనివాస్, ఏఎంసీ కైలాస్‌తో పాటు విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యాలయ వాతావరణం భక్తి రసభరితంగా మారింది. సిబ్బంది కుటుంబ సభ్యులు కూడా వచ్చి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అధికారులు మాట్లాడుతూ, "ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు జరుపుతున్నాం. వినాయకుడు విఘ్నాలను తొలగించి అందరికీ ఐశ్వర్యం, శ్రేయస్సు కలగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. పూజ అనంతరం సిబ్బందికి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం మొత్తం పూలతో, అలంకార దీపాలతో కళకళలాడింది.

## మధురానగర్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా గణపతి పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మధుర నగర్ బీజేపీ కార్యాలయంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ కీర్తి హర్ష ఘనంగా గణనాథునికి మహా హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరుని పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శుక్రవారం రోజున మధురానగర్ కాలనీలో మేకల కీర్తి హర్షకిరణ్ ఏర్పాటు చేసిన గణనాథునికి మహిళలు మహాహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళామణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ అనంతరం వాయనాలు అందజేశారు.

# తెలుగు భాష అమ్మవంటిది



హయత్ నగర్, మేజర్ న్యూస్ః తెలుగు భాష అమ్మవంటిదని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేశ్‌బాబు అన్నారు. శుక్రవారం కాలేజీలో తెలుగు విభాగం కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో గిడుగు వేంకట రామమూర్తి పంతులు జయంతిని సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.పి.సురేష్‌బాబు మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో అంకిత భావంతో గిడుగు రామమూర్తి పంతులు గ్రాంథిక భాష నుంచి వ్యవహారిక భాషలోకి తెలుగు మార్గాన్ని మళ్లించి దశ దిశలా తెలుగు వ్యాప్తికి కృషి చేశారు. అలాంటి దీక్షను విద్యార్థులు కూడా అలవర్చుకొని భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగు విభాగం అధ్యక్షులు డా.బి.నరసింహ గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరెడ్డి, తెలుగు అధ్యాపకులు డా.జి.వెంకటలక్ష్మి, డా.గంజి శశిధర్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల చైతన్యమే లక్ష్యంగా 1500 కిలోమీటర్ల పాదయాత్ర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఫౌండర్, చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి విశ్వకర్మల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక , సామాజిక చైతన్యం కోసం సెప్టెంబర్ 17 నుండి నవంబర్ 20 వరకు ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ కు 1500 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం బషీర్బా గ్ ప్రెస్ క్లబ్లో పాదయాత్ర పోస్టర్ను పోస్టర్ ను శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఉత్తర ప్రదేశ్ మాజీ విద్యాశాఖామంత్రి రామ్ ఆశ్రే విశ్వకర్మ, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, రఘువీర్ ప్రతాప్, సుదర్శనాచారి, గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామాచారి, కూరెళ్ళ శివరామ్ ఆచారి, ప్రవీణ్ కుమార్, త్రినాథ్ చారి, పట్నాల సావిత్రి, ఆర్.వి.లక్ష్మీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వబ్రాహ్మణ సమాజం కోసం దేశవ్యాప్తంగా కృషి చేస్తోందని, ఇటీవల టాంక్ బండ్ నుండి శ్రీశైలం వరకు బైక్ యాత్ర, ఎల్.బి.నగర్ నుండి కడప జిల్లా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి మఠం వరకు 500 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. గ్రామ గ్రామాన విశ్వబ్రాహ్మణుల్ని చైతన్యం చేసేందుకు విశ్వనాథుల పుష్పగిరి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రెండవ విడతలో బాగంగా 1500 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టనున్న పుష్పగిరి వెంట విశ్వబ్రాహ్మణులు నిలవాలని తెలిపారు. ఉత్తరప్రదేశ్ మాజీ విద్యాశాఖా మంత్రి రామ్ ఆశ్రే ఉత్తరప్రదేశ్ లో ఎనిమిది శాతం విశ్వకర్మల జనాభా ఉంది. వారి మధ్య ఐక్యత వల్ల విద్యలో చైతన్యం సాధించడం ద్వారా విశ్వకర్మలలో రాజకీయ చైతన్యం సాధించాం. స్థానిక సంస్థల్లో మన పోరాటం సాగాలి, అది ఎమ్మెల్యే సీట్లను గెలుచుకునేంతవరకు విశ్రమించకూడదు. పాదయాత్ర పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నాను విశ్వబ్రాహ్మణులు దేశంలో వందకు పైగా పేర్లతో పిలువబడుతున్నారు. మొత్తం ఒకే పేరు కిందికి వస్తే దేశవ్యాప్తంగా ఎనిమిది నుండి తొమ్మిది శాతం ఉంటాం. అప్పుడు విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత పెద్ద ఎత్తున లభిస్తుంది.తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి మాట్లాడుతూ విశ్వకర్మ జాతి కోసమే జీవితాన్ని అంకితం చేసుకొని నిత్యం విశ్వబ్రాహ్మణుల సమస్యల మీద పోరాటం చేస్తున్న పుష్పగిరి నిజంగా సమస్త బిసి కులాలకు ఆదర్శం అన్నారు.అనంతరం మధుసూదనాచారి రామ్ ఆశ్రే గారికి సన్మానం నిర్వహించారు. బసవోజు దేవేంద్రాచారి, విశ్వనాథ్ ఆచారి, వడ్ల సుమంత్ ఆచారి, రాజశేఖర్, బండారు విజయ్ చారి తదితరులు పాల్గొనారు.

# ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శనలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : వినాయక చవితి సందర్భంగా కనక దుర్గా నృత్య విభావరి అధ్యక్షురాలు, నృత్య గురువు నిర్మలా ప్రభాకర్ ఆధ్వర్యంలో నృత్య కళాకారులు ప్రదర్శించిన భర తనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వినాయక స్తుతి శివాష్టకం, జతీశ్వరం, గంధం పూయరుగా, శివకేతం అయిగిరి నందిని తదితర అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా నిర్మలా ప్రభాకర్ మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా తమ శిష్య బృందం ప్రత్యేకంగా రూపొందించిన అంశాలను ప్రదర్శిస్తారని తెలిపారు.

# గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ





నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతా వరణంలో నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ తెలియజేసారు. శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు గణేష్ నిమజ్జనానికి సంబంధించిన విషయాలపై కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ శుక్రవారం పోలీస్ అధికారులు, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నిమజ్జనం సాఫీగా జరగడానికి తీసుకున్న చర్యలు ప్రశంసిస్తూనే, భక్తులకు, వినాయక నిమజ్జనానికి వచ్చే విగ్రహమూర్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కమిషనర్ సాబీర్ అలీ, పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్వో రమేష్, ఇరిగేషన్ ఎలక్ట్రిసిటీ అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి, కోకన్వీనర్ ఆకుల సతీష్, నిజాంపేట్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ రచ్చ చక్రధర్ ప్రగతి నగర్ కన్వీనర్ అరుణ్ రావు, డా. ఎంఆర్ఎస్ రాజు, దాసి నాగరాజు, బాబు చౌదరి, సత్య నారాయణ, అశోక్, వెంకట్రావు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్యామ్ సుందర్‌కు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంచి శ్యామ్ సుందర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్, థియాజోలిడినియోన్స్ యొక్క సంశ్లేషణ, లక్షణం, థియాజోలిడినియోన్ భాగం యొక్క జీవసంబంధమైన, డాకింగ్ అధ్యయనాలపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. పర్యావరణ అనుకూల రసాయన శాస్త్రం, ఔషధ రసాయన శాస్త్రం..రెండింటిలోనూ ఈ అధ్యయనం ద్వారా గణనీయమైన కృషి చేశారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. తేలికపాటి, గది ఉష్ణోగ్రత పరిస్థితులలో పునర్వినియోగపరచ దగిన సిలికా మద్దతు గల ఫాస్ఫోమోలిబ్డిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి డాక్టర్ శ్యామ్ సుందర్ బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్ ను సంశ్లేషణ చేయడానికి సమర్థవంతమైన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. ఈ వినూత్న ప్రక్రియ సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే వేగవంతమైన ప్రతిచర్య సమయాలు, అధిక దిగుబడి,పర్యావరణ అనుకూల ప్రయోజనాలను అందిస్తోందన్నారు.

ఈ అధ్యయనం తరువాతి దశలో, డాక్టర్ శ్యాం నూతన థియాజోలిడిన్-2,4-డయాన్ ఉత్పన్నాల శ్రేణిని రూపొందించి, సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. వాటిలో చాలా గ్రామ్-పాజిటివ్ వ్యాధికారకాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ చర్యను చూపించాయని, తదుపరి తరం యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ల అభివృద్ధికి కొత్త అవకాశాలను ఇస్తున్నాయని వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన పదవులు పొందిన వారిని సన్మానించిన కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సెల్వా చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ఉద్యమ నాయకుడు నరేష్ ప్రజాపతి ని జాగృతి ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాచ మల్ల బాలకృష్ణ ఎం బి సి అధ్యక్షులుగా నియమించిన జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత కి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా పదవులు పొందిన వారిని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సెల్వా చారి అభినందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బీసీల పక్షాన నిరంతరం42% రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్నటువంటి బీసీలకు అండగా నిలబడినటువంటి కల్వకుంట్ల కవితకు ప్రతి ఒక్క బీసీ అండగా నిలిచి బీసీల హక్కులను సాధించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం అధ్యక్షులు కోళ్ల శ్రీనివాస్ , నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజన్న, మల్లెపాక యాదగిరి ,మురళీకృష్ణ , రవికుమార్ ,అశోక్, కోటా చారి , ఆరెకటిక సంఘం అధ్యక్షులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి, విజయం సాధించాలి : కె.పి.విశాల్ గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : విగ్నేశ్వరుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి, విజయం సాధించాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కె.పి.విశాల్ గౌడ్ ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శుక్రవారం మూడు గుళ్ల దేవస్థానం కమిటీ వారు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను వారి యొక్క ఆహ్వానం మేరకు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, కోశాధికారి పోతరాజ్ మహేందర్ కుమార్, మూడుగుళ్ల దేవస్థాన కమిటీ కార్యదర్శి కవాడి జైపాల్ రెడ్డి, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉలిపి వెంకటేష్ కురుమ, జిట్టా రామేశ్వర్ రెడ్డి, కుంట వేణు ముదిరాజ్, కుంట అజయ్ ముదిరాజ్, ఠాగూర్ విజయేందర్ సింగ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





సీతాఫలమండి, మేజర్ న్యూస్: విఘ్నేశ్వరుని పూజలో కాంగ్రెస్ నాయకుడు దాడిగ సందీప్ రాజ్.

# క్రీడా ప్రముఖులకు మేజర్ ధ్యాన్‌చంద్ అవార్డుల ప్రదానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు యువ క్రీడాకారులు, విద్యార్థులు కృషి చేయాలని తెలంగాణ ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారేటట్లు క్రీడాకారులు కృషి చేయాలని అన్నారు.క్రీడలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడి నుండి బయట పడి ఆరోగ్యంగా ఆనందంగా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జాతీయ పర్యావరణ పరిరక్షణ మండలి సలహాదారులు , ప్రముఖ పర్యావరణవేత్త లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, భారత హాకీ ఇంద్రజాల నైపుణ్యాన్ని ప్రపంచవంతటా చాటి చెప్పి, దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లిన క్రీడా మహనీయుడు మేజర్ ధ్యాన్చంద్ అని అన్నారు.ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ గత 40 సంవత్సరాలుగా చేస్తున్న కార్యక్రమాలను వివరించి ధ్యాన్చంద్ జీవిత చరిత్రపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ , బి ఓ సి ఐ యు టి,ఓ యు కార్యదర్శి ప్రొఫెసర్ కె దీపాల,ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శ్రీదేవి, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ మేజర్ శివప్రసాద్, బేగంపేట్ లోని సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ మరియు పీజీ మహిళా కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ ఫరూక్ కమల్, సైనిక్ పూరి లోని భవాన్స్ వివేకానంద డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి కొండల్ రెడ్డి, న్యూ మల్లేపల్లిలోని అన్వర్ లూమ్ డిగ్రీ పీజీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధినేత డైరెక్టర్ మేజర్ డాక్టర్ సయ్యద్ సిద్దిక్ హసన్లకు మేజర్ ధ్యాన్చంద్ ఎక్సలెన్సీ అవార్డు 2025 ను ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మాని ంచి అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముది రాజ్ ఒక సందేశం పంపుతూ క్రీడాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని యువకులు విద్యార్థులు కూడా క్రీడారం గంలో ఎదిగి పథకాలు సాధించి ప్రభుత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా చేరాలని పిలుపునిచ్చారు. కోఆర్డినేటర్లు డాక్టర్ జి వేణుగోపాల్,శ్రీ బి. సూర్య, మహమ్మద్ అత్తరు షరీఫ్ కుమారి చింతపర్తి స్వాతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఢిల్లీ సీఎంకు ఆహ్వానం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శ్రీ మతి గీతా మూర్తి ఈ రోజు డిల్లీ ముఖ్య మంత్రి శ్రీ మతి రేఖా గుప్తా ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసారు. తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ తాము ఒక పుస్తక ఆవిష్కరణ డిల్లీ లో చేయబోతున్నట్టు ఆ సందర్భంగా డిల్లీ ముఖ్య మంత్రిని కలిసి ఆ ఆవిష్కరణ కు ఆహ్వానించి నట్టు బంగారయ్య శర్మ గారు తెలిపారు.

## ప్రొ. ఎస్వీకి గిడుగు జాతీయ జీవన సాఫల్య పురస్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 'సుప్రసిద్ధ కవి, విమర్శకులు, పరిశోధకులు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొ. ఎస్వీ సత్యనారాయణకు తొలి తెలుగు భాషా శాస్త్రవేత్త, వ్యావహారిక భాషా ఉద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జాతీయ జీవన సాఫల్య పురస్కారాన్ని ఈ నెల 31 (ఆదివారం) న ఉదయం 10.30 గంటలకు రవీంద్ర భారతిలో ప్రదానం చేయడం జరుగుతుంది. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రతియేటా ప్రతిభావంతుల్కైన కవులకు, సాహితీవేత్తలకు అందజేసే గిడుగు జాతీయ జీవన సాఫల్య పురస్కారానికి ఈయేడాది (2025) ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ ఎంపికయ్యారు. 30కి పైగా సాహితీ సత్కారాలు, పురస్కారాలు పొందిన ఎస్ వి సాహిత్య, సాంస్కృతిక, పరిశోధన, పరిపాలనారంగాలకు చేస్తున్న విశిష్టమైన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నామని తెలిపారు

# "సుమధుర ఫౌండేషన్ విద్యా కార్యక్రమం ప్రారంభం"

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయంతో సుమధుర ఫౌండేషన్ తమ ప్రతిష్టాత్మక విద్యా కార్యక్రమం 'సుమధుర నిర్మాణ శత శతమ్'ను ఆగస్టు 29న లాంఛనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 25 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 7,000కు పైగా విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. రంగారెడ్డి జిల్లా తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.సమానమైన విద్యా అవకాశాలు కల్పించడం, విద్యా నాణ్యతను పెంచడం, విద్యార్థుల కెరీర్ దిశలో మార్గనిర్దేశం చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ప్రారంభ దశలో ఒక సంవత్సరం పాటు అమలయ్యే ఈ కార్యక్రమం దీర్ఘకాలంలో 10 సంవత్సరాలపాటు కొనసాగనుంది. విద్యా సహాయం, స్కాలర్‌షిప్ అవకాశాలు, పరీక్షా సన్నాహక మార్గదర్శకాలు, పీర్-టు-పీర్ లెర్నింగ్ వంటి అంశాలు ఇందులో భాగమవుతాయి. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించేందుకు సుమధుర స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కూడా త్వరలో ప్రవేశపెట్టనున్నారు. కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా సుమధుర గ్రూప్ ఏవీపీ సిఎస్ఆర్ %ఌ% సస్టైనబిలిటీ శ్రీమతి జీవన కలకుంట్ల మాట్లాడుతూ నాణ్యమైన విద్యే ప్రగతిశీల సమాజానికి పునాది అని పేర్కొన్నారు. "వనరులు తక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సహాయం మరింత అవసరం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి నేర్చుకునే, ఎదిగే, పెద్ద కలలు



కనగల అవకాశం పొందాలి. మా కట్టుబాటు 100 శాతం చేర్పు, 100 శాతం ప్రభావం" అని అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ స్థాపకుడు శ్రీ రవీందర్ రావు మాట్లాడుతూ ఇది 8వ నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన తొలి పెద్ద ప్రాజెక్ట్ అని అన్నారు. గ్రామీణ పాఠశాలలలో విద్యార్థులకు అవకాశాలు తక్కువగా ఉన్న తరుణంలో ఈ కార్యక్రమం సమయోచితమని, ఇది విద్యా నాణ్యతను పెంచి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ విద్యార్థులకు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య బంధాన్ని బలపరచడంలోనూ దోహదం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య ప్రాముఖ్యతపై అవగాహన పెంచి, ప్రతి విద్యార్థి తన ప్రతిభను వికసించే వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం.

# ఫ్యాన్సీ డ్రెస్‌లో అలరించిన చిన్నారులు

## విజేతలకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా రాజీవ్‌నగర్ కాలనీ గణేశ్ మండపం వద్ద గురువారం నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న కాలనీ చిన్నారులు ఆద్యంతమూ చక్కటి హావభావాలతో ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధులను దర్శించుకున్న కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్ పరిధిలోని పూలపల్లి బాలయ్య కాలనీలో సదానంద్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శని వారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజకు హాజరైన కార్పొరేటర్ ను, ఉత్సవ కమిటీ నిర్వాహకు లు శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మండపం వద్ద పూలపల్లి భరత్ భూషణ్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభిం చారు. అనంతరం కార్పొరేటర్ శివాజీ నగర్ లోని వినాయక మండపాన్ని దర్శించుకుని, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పూలపల్లి రఘు వీర్ యాదవ్, బీజేపీ మౌలాలి డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నేత, ఓబీసీ నాయకులు బ్రహ్మాచారి, కాలనీ వాసులు పాల్గొన్నారు



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో వినాయక నిమజ్జనం కోసం చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన బేబీ పాండ్ ను జిహెచ్ఎంసి అధికారులు ఏఈ ప్రసన్న తో కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ బేబీ పాండులో మూడు అడుగుల లోపు ఉన్న విగ్రహాలను నిమజ్జనం చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు అని అన్నారు. ప్రజలందరూ దీన్ని వినియోగించుకోవాలని కోరారు.

చంపాపేట(రెడ్డి కాలనీ) ప్రభుత్వ పురుషుల వికలాంగుల సదనంలో నెలకొల్పిన గణనాధుడి మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,శ్రీనాధ్,చంద్రశేఖర్ రెడ్డి,సింగిరెడ్డి వేణుగోపాల్ కమిటీ సభ్యులు కట్ట.ప్రసాద్,మోహన్ రెడ్డి,భాస్కర్ గౌడ్,మోహన్,బొర్ర భాస్కర్,రామచంద్ర,వెంకన్న తదితరులు పాల్గొన్నారు...... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



## వినాయక చవితి మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక : ఆలె శ్యామ్ కుమార్ జీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, విఘ్నేశ్వరుని పూజించడం ద్వారా ప్రతి ఇంటిలో శాంతి, సౌఖ్యం, అభివృద్ధి కలుగుతాయని అఖిల భారత ధర్మ జాగరణ సంయోజక్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఆలె శ్యామ్ కుమార్ జీ అన్నారు. బాచుపల్లి హరితవనం కాలనీలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేశ్ మండపాన్ని శుక్రవారం ఆలె శ్యామ్ కుమార్ జీ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శులు రమేశ్, మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి, బాచుపల్లి, నిజాంపేట కన్వీనర్లు సుబ్బారావు, చక్రధర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పురోహితులు వేదాశీర్వచనం అందించగా, విజయలక్ష్మి సుబ్బారావు దంపతులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. అత్యంత వైభవోపేతంగా సాంప్రదాయబద్ధంగా ప్రతిరోజు హోమాలతో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ వారిని శ్యామ్ జీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్ జీ, డా. ఎం ఎస్ రాజు, కొండమ నాయుడు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ఆవిష్కరణ కేశ మార్పిడి చికిత్సలో కొత్త దిశ

హైదరాబాద్ మేజర్ న్యూస్ : కేశ పునరుద్ధరణ వైద్యరంగంలో భారత్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. భారతీయులు అభివృద్ధి చేసిన ప్రత్యేక సూత్రం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ, ప్రపంచవ్యాప్తంగా రోగులకు కొత్త ఆశను నింపుతోంది. ప్రసిద్ధ వైద్య పత్రికలో ఇటీవల ప్రచురితమైన విశ్లేషణ ప్రకారం, ఈ కొత్త చికిత్స సాంప్రదాయ కేశ మార్పిడి విధానాల కంటే దాదాపు 43 శాతం మెరుగైన ఫలితాలను అందించగలదని నిర్ధారితమైంది. ఈ పరిశోధనలో భారత్, అమెరికా, మలేషియా వైద్య నిపుణులు కలిసి పనిచేశారు. మొత్తం 112 మంది రోగులపై జరిగిన ఈ అధ్యయనంలో, కొత్త సూత్రం కేశ మార్పిడి చేసిన గ్రాఫ్ట్‌లను కాపాడటంలో, వేగంగా కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిందని తేలింది. నిపుణుల వివరాల ప్రకారం, ఈ చికిత్స తీసుకున్న రోగులకు కేవలం కొత్త కేశం పెరిగిన ఆనందమే కాకుండా, సాధారణ చికిత్సలతో పోలిస్తే కోలుకునే సమయం తక్కువగా ఉండడం, తిరిగి వైద్యానికి వెళ్ళాల్సిన అవసరం తగ్గడం, మానసికంగా విశ్వాసం పెరగడం వంటి అనేక లాభాలు లభిస్తున్నాయి. దీని వల్ల ఈ విధానం కేవలం వైద్యపరంగానే కాకుండా జీవనశైలిలోనూ పెద్ద మార్పు తీసుకువస్తోందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సూత్రం ఆధారంగా కేశ పునరుద్ధరణ చికిత్సలు 10కుపైగా దేశాలలో అందుబాటులో ఉన్నాయి. వైద్య నిపుణుల అంచనా



ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా నాలుగు బిలియన్ అమెరికన్ డాలర్లకు పైగా విలువ కలిగిన కేశ పునరుద్ధరణ రంగంలో, ఈ కొత్త ఆవిష్కరణ త్వరలోనే అంతర్జాతీయ ప్రమాణంగా అవతరించే అవకాశం ఉంది. ఇప్పటికే అనేక దేశాలలో రోగులు దీని ఫలితాలను అనుభవిస్తున్నారని, ఈ విధానం భవిష్యత్‌లో మరింత విస్తృతంగా ప్రాచుర్యం పొందుతుందని నిపుణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కేశం కోల్పోయి బాధపడుతున్న వారికి ఇది ఒక శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## భగవంతుని పూజకు భక్తి ప్రధానం : మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భగవంతుని పూజకు భక్తి ప్రధానమని, భక్తి లేకుండా బంగారు విగ్రహాన్ని పూజించినా ఫలితం ఉండదని, త్రికరణ శుద్ధితో, భక్తి శ్రద్ధలతో చిన్న మట్టి వినాయకున్ని పూజించినా ఫలితం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ నగర పాలక సంస్థ కార్యాలయంలో గల వినాయకుడిని మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల విఘ్నాలను తొలగించే దేవాధిదేవుడు విఘ్నేశ్వరుడని, ఏ పూజ చేయాలన్నా తొలి పూజను ఆయనకే చేస్తారని అన్నారు. మనం చేసే మంచి పనులకు ఎలాంటి విఘ్నాలు ఎదురుకాకుండా ఉండేందుకు వినాయకుడిని పూజిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి : మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ :గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. శుక్రవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ న్యూ శ్రీనివాస కాలనీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో న్యూ శ్రీనివాస కాలనీ సభ్యులు మహేష్ యాదవ్, ప్రకాష్, వెంకన్న, వెంకటేశ్వర్, వెంకటరామరాజు, రామ్ మోహన్ రావు, మధు, రామకృష్ణారెడ్డి, కరీం, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో గణనాథుడికి విశేష పూజలు

పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏ.జి.ఎం సతీష్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:శ్రీ చైతన్య పాఠశాల వనస్థలిపురం శాఖలో విఘ్నాలకు అధిపతి అయిన గణనాథునికి విశేషమైన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.ఎం టి. సతీష్, ఆర్. ఐ వెంకట్‌రెడ్డి, జోనల్ అకాడ మిక్ కో ఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ కామేశ్వరి, నవ్య, వనస్థలిపురం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, దిల్‌సుఖ్‌నగర్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్, వనస్థలిపురం పాఠశాల



డీన్ మహేష్, ఏ.వో మల్లేష్, జోనల్ పి.ఈటి అయోధ్య, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ జ్యోతి, ఐ.పి.ఎల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సునీత, ప్రైమరీ ఇన్‌చార్జ్ దుర్గ, ఉపాధ్యాయ బృందం పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. విద్యార్థులలో ఆధ్యాత్మిక చింత కలిగే విధంగా పాఠశాలలో వినాయక స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించామని, విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులు కలగాలని, ఆ దేవ దేవుడి ఆశీస్సులు అన్ని వేళలా విద్యార్థుల మీద ఉండాలని, పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఏ.జి.ఎం సతీష్, ఆధ్యాపక బృందం ఆకాంక్షించారు

## అలరించిన వీణ కచేరి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : వినాయక చవితి పండుగ సందర్భంగా శిఖర ట్రాంక్విల్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రముఖ వీణ కళాకారిణి ఆధ్వర్యంలో వీణ కచేరి నిర్వహించారు. రవీందర్ రెడ్డి, మురళీ కృష్ణ, నివేదిత, స్వప్న, శ్రావణి, అడ్వకేట్ టివిశిరీష, ,టివి నివేదిత, శ్రావణి , స్వప్న గణనాధునికి స్వరపల్లవులతో గానం చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , జనరల్ సెక్రటరి గోపినాథ్ మాట్లాడుతూ... వీణ కచేరి ఎంతో అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. తాము ఏర్పాటు చేసిన వినాయక మండపంలో తొమ్మిది రోజులపాటు వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

### వినాయక చవితి నిమజ్జనం ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : కొలన్ నీలా గోపాల్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా జాగ్రత్తలు పాటించాలని కొలన్ నీలా గోపాల్ రెడ్డి సభ్యులకు సూచించారు. శుక్రవారం నిజాంపేట్ పలు యూత్ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం, నిమర్జన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది.



పూజలు : సాయి అపార్ట్ మెంట్స్ లో గణేషు నకు ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు!:ముషీరాబాద్ మేజర్ న్యూస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: గణనాధుడి ప్రత్యేక పూజలో నామాలగుండు ఆంజనేయ స్వామి ఆలయ గుడి చైర్మన్ చందర్.

# ఘనంగా నాగార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 26వ నవ రాత్రి ఉత్సవాలు

● ఉత్సవాల సందర్భంగా ఆకట్టుకున్న పౌరాణిక పద్య నాటక ప్రదర్శన ● కళాకారులను సత్కరించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని నాగార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తార్నాక వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా ఈనెల 28వ తేదీ గురువారం రోజున శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారు కురుక్షేత్రం నాటకము నుండి మయసభ శయన దృశ్యము రాయభారము కృష్ణుడి షోలో పౌరాణిక పద్య నాటకాలు ప్రదర్శించారు. మల్లాది వెంకటరమణ సీనియర్ రంగ స్థల కళాకారుడు పౌరాణిక పద్యాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. ఈ సందర్భంగా నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా మల్లాది వెంకటరణమ, దుర్యోధనుడుగా యం. సాల్వాచారి, అర్జునుడుగా బి. నారాయణ స్వామిలు నటించగా, సంగీతం మంగపతిరావు, మేకప్ బాపన పల్లి పరమేశ్వర్‌లు అందించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ జాతపద పద్య నాటకము తెలుగు వారి సొంతమని, దానిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కమిటి సభ్యులు జలందర్‌రెడ్డి మాట్లాడుతూ పద్యనాటకము తెలుగు వారి సొంతమని దానిని కాపాడుతున్న కళాకారులు, అభిమానులు అభినందనీయులన్నారు. కళాకారులను ప్రభుత్వం మరింతగా



ప్రోత్సహించి నాటక రంగాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా విస్తృతంచేయాలన్నారు. పీసపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్యనాటకాలను కాపాడుతున్న కళాకారులను సత్కరించుకోవడం బాధ్యత అన్నారు. నరేష్ మాట్లాడుతూ సీనియర్ కళాకారులు మల్లాది వెంకటరమణ టీమ్ నటులు అద్భుతంగా నటించి తమ నటనతో తమను ఆనందింప చేశారని కొనియాడారు. డొక్కా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నాటక ప్రదర్శనలు ఇస్తు నాటక రంగాన్ని కాపాడుతున్న కళాకారులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పీసపాటి లక్ష్మి, సంధ్యారాణి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గుజరాత్ పత్తి రైతుల సదస్సుకు తెలంగాణ రైతులు కదలి రావాలి

**రాష్ట్రంలో వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మోదీ ప్రభుత్వం పత్తిపై దిగుమతి సుంకం మినహాయింపు నివ్వడం దుర్మార్గం అని, దేశంలోని రైతులు ముఖ్యంగా తెలంగాణ రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. హైదరాబాద్, లిబర్టీ ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర నేతలు బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, శివాజీ, దర్శనం రమేష్, రాకేష్ రెడ్డి లతోకలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. పత్తి దిగుమతి సుంకంపై మినహాయింపును 2025 డిసెంబర్ 31 వరకు పొడిగించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ట్రంప్ మన ఎగుమతులపై 50 శాతం సుంకం విధించడం ఫలితంగా మన దేశీయ పరిశ్రమలన్నీ మూతపడే దశలో ఉన్నాయని, ఎగుమతులన్నీ ఆగిపోయాయని, మన రైతులు, మన పారిశ్రామికవేత్తలు, మన వ్యాపారులను ట్రాంప్, మోదీ ఇద్దరు కలసి దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ట్రంప్ 50 శాతం సుంకం విధిస్తే , ప్రతిఫలంగా 100 శాతం విధించాలని, ప్రధాని మోదీ ట్రాంప్ ముందు తలవంచి మన ఎగుమతి సుంకాలను మినాయింపులను ఇవ్వడం దేశంలోని రైతులను, పారిశ్రామికవేత్తలను మోసం చేయడమేనని. ప్రధాని మోదీ వెంటనే స్పందించి, పత్తి దిగుమతి సుంకంపై మినహాయింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. పత్తి రైతులను ఆదుకునేందుకు ఆప్ అధినేత అరవింద కేజ్రీవాల్ నేతృత్వంలో వచ్చే సెప్టెంబర్ 7న గుజరాత్ రాష్ట్రంలో పత్తి రైతుల సభకు తెలంగాణ రైతన్నలందరూ కదలి రావాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో వరదల బీభత్సం వల్ల వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఆదుకోవాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి న్యూ శ్రీనివాస కాలనీ లోనీ వివిధ వినాయకుడిని మండపాలలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆయా మండపంలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని, భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ మన్నే మహేష్ యాదవ్, కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఇష్టానుసారంగా నిర్మాణాలు.. ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్ పరిధులలో ఎక్కడచూసినా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు సీతాఫలమండిలోని పిలోస్కర్ కాలనీలో పరిమితులు ఒకలాగా నిర్మాణాలు ఒకలాగా, బౌద్ధనగర్ లో స్టిల్ట్ + రెండు అనుమతులు తీసుకొని అదనంగా మరొక స్లాబ్, ఇందిరానగర్ రోడ్ నెం. 1లో నాలాను ఆనుకొని మరొక నిర్మాణం, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎంత మాత్రం పట్టించుకోని ఉన్నతాధికారులు. ఈ అక్రమ నిర్మాణాలపై జోనల్ కమీషనర్ కు టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేయనున్న ఫిర్యాదుదారులు.

## రాజీవ్‌నగర్ గణేశునికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం రాజీవ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో కొలువైన గణనాథునికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, తదితర నేతలను అభినందించి, కాలనీ పెద్దలు పలువురిని ఆయన సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దీపక్‌రెడ్డి, గౌతంరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు ఎన్‌ఎస్ రెడ్డి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌టి యూత్ అసోసియేషన్ వినాయకుడి పూజలో ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో టీ.ఆర్.టీ. యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు రాజేష్ సింగ్, జుగ్ను శేఖర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వినాయక చవితి పురస్కరించుకుని శేరిలింగంపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించుకుని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మారబోయిన రాజు యాదవ్, ప్రసాద్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
హెల్పర్స్ కావలెను
ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మెడలో కణితితో యువతికి పదేపదే కిడ్నీలో రాళ్లు

## పారాథైరాయిడ్ అడినోమా అనే అరుదైన సమస్య కారణం, విజయవంతంగా చికిత్స చేసిన ఏఐఎన్‌యూ వైద్యులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: నగరానికి చెందిన ఒక యువతికి కిడ్నీలో పదేపదే రాళ్లు ఏర్పడుతున్నాయి. సరూర్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆ 29 ఏళ్ల యువతికి అందుకు కారణమేంటో తెలియలేదు. తీరా పరీక్ష చేస్తే.. మెడలో ఆమెకు ఏర్పడిన పారాథైరాయిడ్ ఎడినోమా అనే ఒక రకమైన కణితి కారణమని, దానివల్ల పారాథైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయ్యి, రక్తంలో కాల్షియం స్థాయి పెరిగిపోయి చివరకు కిడ్నీలో రాళ్లు ఏర్పడుతున్నాయని తేలింది. వారం రోజుల నుంచి విపరీతంగా నడుం నొప్పి, మూత్రానికి వెళ్తే మంట, వాంతులు అవుతున్నాయి. ఆమెకు ఇంతకుముందు చాలాసార్లు కిడ్నీలో రాళ్లకు శస్త్రచికిత్సలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను దిల్‌సుఖ్‌నగర్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లోని కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సుభాష్ చంద్రబోస్ ఇంటూరి తెలిపారు. "ఇది చాలా అరుదైన, విభిన్నమైన కేసు. పరీక్షలు చేస్తే ఆమెకు రెండువైపులా కిడ్నీలలో రాళ్లు ఉన్నాయని, అవి మూత్రం బయటకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయని తెలిసింది. ఆ రాళ్లను దశలవారీగా తొలగించాం. తర్వాత ఆమెకు పరీక్షలు చేయగా, రక్తంలో కాల్షియం స్థాయి, పారాథైరాయిడ్ హార్మన్ ఎక్కువగా ఉన్నాయి. దాంతో ఆమెకు పారాథైరాయిడ్ సింటిగ్రఫీ, స్పెక్ట్ సీటీ (పారాథైరాయిడ్ కణితులను గుర్తించే ప్రత్యేక స్కాన్) చేయగా.. మెడలో ఎడమవైపు పారాథైరాయిడ్ గ్రంధిలో కణితి కనిపించింది. ఈ సమస్యకు అదే కారణమని గుర్తించి, శస్త్రచికిత్స చేసి దాన్ని తొలగించాం. దాంతో ఆ యువతి చక్కగా కోలుకున్నారు. పారాథైరాయిడ్ గ్రంధులు మెడలో ఉంటాయి. అవి రక్తంలో కాల్షియం స్థాయిని నియంత్రిస్తాయి. గ్రంధిలో కణితి ఏర్పడడంతో రక్తంలో కాల్షియం, మూత్రంలో కాల్షియం పెరుగుతాయి. ఇలా అధికంగా ఏర్పడిన కాల్షియం కిడ్నీలలోకి వెళ్లి పదేపదే రెండు కిడ్నీల్లో చాలా రాళ్లు ఏర్పడతాయి. కణితిని గుర్తించి తీయకపోతే రోగికి అలా పదేపదే రాళ్లు వస్తూనే ఉంటాయి. ఎవరికైనా ఇలా పదే పదే రాళ్లు ఏర్పడుతుంటే కేవలం రాళ్లు తొలగిస్తే సరిపోదు. వాళ్లకు మెటబాలిక్ పరీక్షలు చేయాలి. కొన్ని రక్తపరీక్షలు చేస్తే దానికి అసలుకారణం ఏంటో తెలుస్తుంది. సరైన పరీక్షలు చేస్తేనే దానికి అసలు కారణం ఏంటో తెలుస్తుంది" అని డాక్టర్ సుభాష్ చంద్రబోస్ వివరించారు. ఈ చికిత్స గురించి ఏఐఎన్‌యూ దిల్‌సుఖ్‌నగర్ శాఖ యూరాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ నారాయణం మాట్లాడుతూ, "కేవలం కిడ్నీలో రాళ్లు తొలగిస్తే చాలదని, కొన్ని ప్రత్యేకమైన పరీక్షలు చేస్తే పదేపదే రాళ్లు ఎందుకు ఏర్పడుతున్నాయో తెలుస్తుందని రోగులకు అవగాహన కల్పించాలి. పిల్లల్లోకూడా ఇలా రెండువైపులా రాళ్లు ఏర్పడితే అందుకు కారణం ఏంటో తెలుసుకుని దానికి చికిత్స చేయాలి" అని తెలిపారు. రోజూ 2.5–3 లీటర్ల నీళ్లు తాగడంతో పాటు ఆహారంలో నిమ్మలాంటి సిట్రస్ పళ్లు తీసుకుంటే రాళ్లు ఏర్పడడం తగ్గుతుంది. అధిక ఉప్పు, అధికంగా జంతువుల కొవ్వు తినకూడదు. శరీర బరువు నియంత్రణలో ఉంచాలి. పిల్లలకు చాక్లెట్లు ఎక్కువగా ఇవ్వకూడదు. ఇవన్నీ చేస్తే కిడ్నీలలో రాళ్లు పదేపదే ఏర్పడకుండా ఉంటాయి.

# మీర్ పేట్ కమిషనర్ ఏ.నాగమణికి వినతి

## సాయి సామ్రాట్ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కారానికి కమిషనర్‌కు విజ్ఞప్తి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 29): 16వ డివిజన్ సాయి సామ్రాట్ నగర్ కాలనీలో యు జి టెండర్లె, అవుట్లేట్ టెండర్ ఓపెన్ చేసి మొదలు పెట్టాలని కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు వాళ్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ నాగమణికి వినతి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ సాయి సామ్రాట్ నగర్ కాలనీలో మంజూరు అయిన టెండర్లు భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ పనికి టెండర్లు ఓపెన్ చేయక అవుట్లెట్ పని మొదలు పెట్టక చాలా ఇబ్బంది పడుతున్నారని దాని గురించి మున్సిపల్ కమిషనర్ నాగమణిని అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రెడ్డిని డి ఇ వేణుగోపాల్ ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ వినతి పత్రం అందజేశారు. అధికారులు సానుకూలంగా స్పందించి డి ఈ వేణుగోపాల్ రెడ్డి సమస్య ఉన్న స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారనీ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దార్ల మధు, ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, కోశాధికారి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కళ్యాణ్ పూర్యానాయక్, ప్రవీణ్ రెడ్డి, పర్వతాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సాయి చారి, రాములు నాయక్, సాయి సామ్రాట్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ. !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :డాక్టర్ నిర్మల లక్కరాజు రచన రూపకల్పన చేసిన విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు పుస్తకావిష్కరణ పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద రెడ్డి శాంతాబయాటిక్ వారి స్వగృహంలో జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి భార్య వసంత తోపాటు కొండపల్లి నరసింహారావు ఐఐటి సైంటిస్ట్ డాక్టర్ కొమ్ము నాగయ్య మరియు రచయిత విశ్వ నియమాల ప్రచారకురాలు విశ్వ నియ మాలు విశ్వ రహస్యాలు పుస్తక రూపకల్పన చేసి రచించి ప్రచారం చేస్తున్నటువంటి లక్కరాజు నిర్మల పుస్తకాన్ని ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. డాక్టర్ వరప్రసాద్ రెడ్డి స్వగృహంలో జరిగింది ఈ పుస్తకము ఈనాటి జనరేషన్ కి ఉపయోగపడేటట్టుగా వారి జీవితానికి మార్గదర్శకం అవుతుందని రేపటి భావితరానికి అత్యంత ఉపయోగాలు ఉన్నటువంటి పుస్తకం అని కొనియాడారు డాక్టర్ కొమ్ము నాగయ్య మాట్లాడుతూ సైన్స్ పరంగా ఇది చాలా ఉత్తమమైన పుస్తకం అని ప్రతి ఒక్కళ్ళు చదివి తీరాల్సిన పుస్తకం అని ప్రతి ఒక్కళ్ళు కొని చదువుకోవాలని సూచించారు కొండపల్లి నరసింహ రావు గారు మాట్లాడుతూ విశ్వ నియమాలను ప్రచారం చేస్తూ తన జీవితానికి సార్ధకత కల్పిస్తున్న లక్కరాజు నిర్మలను ఆశీర్వదించారు డాక్టర్ లక్కరాజు నిర్మల గారు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు విశ్వ నియమాలను చదువుకొని విశ్వ రహస్యాలను తెలుసుకొని తమ జీవితాలను బాగు చేసుకోవాలని అందరికీ విన్నవించారు

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 25- 30 సంవత్సరాల వయసు ఉన్న గుర్తు తెలియని బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి నాగోల్ సాయి నగర్ కాలనీ చెరువులో చనిపోయి కనిపించాడు. వ్యక్తి కుడి చేతిపై బెంగాల్ భాషలో అమిత అని రాసి ఉంది. వివరాలు తెలిసిన వాళు నాగోల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

# 'మానవ మూలం: కృత్రిమ మేధ, నైతికత, భవిష్యత్తు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



హైదరాబాద్, 29 ఆగస్టు 2025: ప్రముఖ విద్యావేత్త, దార్శనికుడు, మేనేజ్‌మెంట్ విద్యలో మార్పులకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ప్రీతమ్ సింగ్ స్మారకార్థం డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఫౌండేషన్, ఐఐఎల్‌ఎం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మాదాపూర్‌లో ఉన్న టెక్ మహీంద్రాలో 'మానవ మూలం : కృత్రిమ మేధ, నైతికత, భవిష్యత్తు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. భారతదేశంలో కృత్రిమ మేధ (ఏఐ) శక్తిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? నైతికత, సమగ్రత, మానవ విలువలను ఎలా కాపాడుకోవాలి? అనే అంశాలపై చర్చించేందుకు విధాన రూపకర్తలు, వ్యాపార నాయకులు, విద్యావేత్తలను ఈ వేదిక ఒకచోట చేర్చింది. ఈ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అల్గారిథమ్ పక్షపాతం, డేటా గోప్యతకు ముప్పు, ఉద్యోగాల కోత వంటి అంశాలపై హెచ్చరించారు. అయితే, విస్తృతంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. మన దేశంలో రూపొందించే కృత్రిమ మేధలో న్యాయం, పారదర్శకత, సమగ్రత వంటి విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హైదరాబాద్ కృత్రిమ మేధ ఆధారిత ఆవిష్కరణలు, నైతికతకు హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు. ఉన్నత విద్యలో కృత్రిమ మేధ లిటరసీ, డేటా సైన్స్, ఎథిక్స్‌ను అనుసంధానించడం అవసరమన్నారు. శాఖల సహకారాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్పొరేట్ నాయకులు దృఢమైన గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అల్గారిథమ్ పక్షపాతంపై ఆడిట్ చేయడం, బాధ్యతాయుతంగా కృత్రిమ మేధను అనుసరించడం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ చైర్మన్ కంటిపూడి పద్మనాభయ్య మాట్లాడుతూ డాక్టర్ ప్రీతమ్ సింగ్ భారతీయ మేనేజ్‌మెంట్ విద్యను గ్లోబల్ ప్రమాణాలకు తీసుకెళ్లారన్నారు. జ్ఞానం, విలువలపై ఆధారపడి ఆయన చూపిన నాయకత్వం తరతరాల నాయకులకు ప్రేరణ ఇస్తూనే ఉందన్నారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, ఫిన్‌టెక్ తదితర కీలక రంగాల్లో సమగ్ర వృద్ధికి కృత్రిమ మేధను వినియోగించడం అవసరమన్నారు. అయితే, సాంకేతికత మనిషి కేంద్రీకృతంగా ఉండాలని పేర్కొన్నారు. డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఫౌండేషన్‌ను జీఎస్కే మాజీ చైర్మన్ పీ ద్వారకానాథ్ వంటి ప్రముఖులు ముందుకు నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఒక మెంటార్ మాత్రమే కాదని, గొప్ప వక్త కూడా అన్నారు. ఆయన తరతరాలను ప్రేరేపించారన్నారు. విలువల ఆధారిత నాయకత్వంపై ఆయన చూపిన ముందు చూపు భవిష్యత్తు నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐఎల్‌ఎం యూనివర్సిటీ డైరెక్టర్ చతుర్వేది మాట్లాడుతూ భారతదేశ మేనేజ్‌మెంట్ సంస్థలను తీర్చిదిద్దడంలోనూ బలోపేతం చేయడంలోనూ డాక్టర్ సింగ్ పోషించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా ఐడీఆర్‌బీటీ డైరెక్టర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సీనియర్ నాయకులతో జరిగిన మార్గదర్శక సెషన్లను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిగ్నోడ్ ఆసియా పసిఫిక్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ మహేశ్వరి మాట్లాడుతూ భారత్ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు డాక్టర్ సింగ్ స్థాయి గల మరిన్ని సంస్థలు అవసరమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతమ్ సింగ్ కుమారుడు డాక్టర్ విపుల్ సింగ్ మాట్లాడుతూ తన తండ్రి జీవితకాల మిషన్‌ను గుర్తు చేశారు. వేలాది మంది సీఈఓలు, సంస్థలకు శిక్షణ ఇవ్వడం, మెంటరింగ్ చేయడం ద్వారా దేశ నిర్మాణం ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించడమే ఆయన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఆర్థికవేత్త, రచయిత, క్రక్స్ సహ స్థాపకుడు ప్రొఫెసర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ) మనుషులకు కుటుంబం, సమాజంతో మరింత బలమైన బంధాలను నిర్మించుకునే స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం నైపుణ్యం గల ఇంజినీర్లను కాకుండా, నైతిక విలువలతో కూడిన నాయకులను తీర్చిదిద్దాలన్నారు. కార్పొరేట్లు దయతో ఉండాలన్నారు. చెప్పడం సులభమని, ఆచరణ కష్టమని తెలిపారు. డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఫౌండేషన్, ఐఐఎల్‌ఎం యూనివర్సిటీ, కృత్రిమ మేధ ఆధారిత యుగంలో నైతికతతో కూడిన, దూరదృష్టి గల నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించాయి.

# 47 ఏళ్ల వ్యక్తి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒక క్షణం లో జీవితం పూర్తిగా మారిపోవచ్చు, ఈ కథ అందుకు సజీవ ఉదాహరణ. న్యూరో ఫైబ్రోమాటో సిస్ తీవ్రమైన కైఫోస్కోలియోసిస్‌తో బాధపడుతున్న 47 ఏళ్ల రోగి ఇటీవలే స్పైన్ సర్జన్ డా. సూర్యప్రకాశ్ రావు చేత వెన్నెముక శస్త్రచికిత్స చేయించుకున్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తియింది. రోగి ఫాలో అప్ కోసం మరల హాస్పిటల్ కి రావడం జరిగింది, అదే విధంగా శ్వాసతీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంటే డాక్టర్ పల్మోనాలజిస్ట్ ని సంప్రదించాడని అని చెప్పడం జరిగింది. పల్మనాలజిస్ట్ డాక్టర్ మేఘన రెడ్డి ఓపీ విభాగంలో రోగి రాగానే అనూహ్యంగా కుప్పకూలిపోయారు. ఆయనకు శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది మొదలై, రక్తపోటు గణనీయంగా పడిపోయింది. సెకన్ల వ్యవధిలోనే పరిస్థితి ప్రాణాపాయ స్థాయికి చేరింది. అత్యవసర విభాగం వైద్య బృందం వెంటనే స్పందించి, ఇంటుబేషన్ చేసి ఆక్సిజన్ సపోర్ట్ ఇచ్చి, ప్రాణాపాయ నివారణ చర్యలు చేపట్టారు. తక్షణంగా నిర్వహించిన స్కానింగ్‌లో కుడి ఇంటర్నల్ మామరీ ఆర్టరీ ప్సూడోఅన్యూరిజం రుప్చర్ అయి, ఛాతీ గుహలో భారీ రక్తస్రావం (హీమోథోరాక్స్) ఏర్పడిన విషయం తెలిసింది. ఇది కుడి ఊపిరితిత్తిని పూర్తిగా కుంగిపోయేలా చేసింది. ఇది అత్యంత అరుదైన మరియు అత్యవసర పరిస్థితి. వెంటనే రోగిని క్యాథ్ ల్యాబ్‌కు తరలించి, ఇంటర్వెన్షనల్ రేడియోలజిస్ట్ డా. సాయితేజ సూపర్ సెలెక్టివ్ ఎంబోలైజేషన్ పద్ధతిలో కాయిల్స్ మరియు గ్లూ ఉపయోగించి రక్తస్రావాన్ని పూర్తిగా ఆపగలిగారు. ఇది రోగి ప్రాణరక్షణలో కీలకమైన దశ.రక్తస్రావం ఆగిన తర్వాత కూడా పరిస్థితి సులభం కాలేదు. రోగికి మళ్లీ రక్తస్రావం, ఊపిరితిత్తి కుంగిపోవడం, మైక్రోబియల్ ఇన్ఫెక్షన్ వంటి గంభీర సమస్యలు ఎదురయ్యాయి. శస్త్రచికిత్స చేయడానికి రోగి శరీర స్థితి అనుకూలంగా లేకపోవడంతో, వైద్యులు చెస్ట్ ట్యూబ్ ద్వారా స్ట్రెప్టోకైనేస్ థ్రోంబోలిటిక్ చికిత్స అందించారు. ఈ చికిత్స ద్వారా ఛాతీలో ఏర్పడిన రక్త గడ్డలు కరిగి, ఊపిరితిత్తి తిరిగి విస్తరించింది. పల్మనాలజీ, క్రిటికల్ కేర్, ఇంటర్వెన్షనల్ రేడియోలజీ విభాగాల సమన్వయంతో, రోగి ఐసీయూలో నిరంతర పర్యవేక్షణలో ఉంచబడ్డారు. ప్రతి క్షణం విలువైన ఈ పరిస్థితిలో, బృందం చురుకైన వైద్య చర్యలు, సమయోచిత నిర్ణయాలతో రోగి ఆరోగ్యాన్ని క్రమంగా పునరుద్ధరించింది. చివరికి, అనేక రోజుల పోరాటం తర్వాత, రోగి పూర్తిగా కోలుకొని విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యారు.డా. మేఘనా రెడ్డి సంకెపల్లి, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్, మాట్లాడుతూ "ఇలాంటి సందర్భాల్లో ప్రతి నిమిషం ప్రాణరక్షణలో కీలకం. మొదటి ఐదు నిమిషాల్లో రోగికి శ్వాస సపోర్ట్, ప్రాణాపాయ నివారణ చర్యలు అందించడం వల్లే, తరువాతి చికిత్సలకు మార్గం సుగమమైంది ."“థ్రోంబోలిటిక్ చికిత్స ద్వారా ఛాతీలోని రక్త గడ్డలు కరిగి, ఊపిరితిత్తి తిరిగి పనిచేయడం ప్రారంభించింది. ఇది రోగి శ్వాసనాళ వ్యవస్థను పునరుద్ధరించడంలో కీలక దశ."డా. సూర్యప్రకాశ్ రావు, స్పైన్ సర్జన్, మాట్లాడుతూ "ఈ రోగి ఇప్పటికే వెన్నెముక సమస్యలతో బలహీన స్థితిలో ఉండటం వల్ల, ఇలాంటి తీవ్రమైన రక్తస్రావం నుంచి బయటపడటం నిజంగా వైద్య బృందం సమయస్ఫూర్తి, సమన్వయ ఫలితం. ఇది కేవలం మెడికల్ స్కిల్స్ కాదు, జట్టు భావం కూడా విజయానికి కారణం."డా. సాయితేజ, ఇంటర్వెన్షనల్ రేడియోలజిస్ట్, మట్లాడుతూ ఇలాంటి ప్సూడోఅన్యూరిజం రుప్చర్లు చాలా అరుదు. రోగి ఆక్సిజన్ సాచ్యురేషన్ చాలా తక్కువ స్థాయికి పడిపోయింది. సమయం వృథా చేయకుండా క్యాథ్ ల్యాబ్‌లోకి తీసుకువెళ్లి, సూపర్ సెలెక్టివ్ ఎంబోలైజేషన్ ద్వారా కాయిల్స్ మరియు గ్లూ ఉపయోగించి రక్తస్రావాన్ని ఆపగలిగాం. ఆలస్యం అయితే ఫలితం భిన్నంగా ఉండేది."

# వి.ఎన్ కరాటే చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సుమన్ తల్వార్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, ప్రజ్ఞాన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండి రవి వివేకానంద



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రముఖ సినీ నటుడు, ఇండియాన్ కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ జన్మదిన వేడుకలు వి. ఎన్. కరాటే అకాడమీ చైర్మన్ వి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్, ప్రజ్ఞాన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి వివేకానంద ముఖ్య అతిధులుగా హాజరై కేక్ కట్ చేసి అకాడమీ పిల్లలకు మిఠాయిలు పంచారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దక్షిణ భారత చిత్రాలలో సుమన తన నటనకు ప్రసిద్ధి చెందిన భారతీయ నటుడుగా పేరుపొందారని, తెలుగు, తమిళ చిత్రాలలో ప్రధాన పాత్రలు, సహాయక పాత్రలు పోషించారని గుర్తు చేశారు. సమాజానికి స్ఫూర్తి దాయకమైన చిత్రాలను నటించి ప్రేక్షకులను మెప్పించిన ఘనత సుమన్ ది అని గుర్తు చేశారు. దాదాపు 5 దశాబ్దాల కేరీర్‌లో ఆయన 10 భాషలలో 7 వందలకు పైగా చిత్రాలలో నటించారని, ముఖ్యంగా అన్నమయ్య సినిమాలో కలియుగ దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి పాత్రలో తెలుగు రాష్ట్ర ప్రజలందరికి ఎప్పటికి గుర్తుండే విధంగా నటించారని సంజయ్‌కుమార్ గుర్తు చేశారు. సినిమా రంగంతో పాటు ఇండియన్ కరాటే లెజెండ్ సుమన్ తాను చిన్న వయస్సు నుంచే మార్షల్ ఆర్ట్స్ పై ఉన్న మక్కువతో ప్రతి రోజు మంచి సాధన చేసి కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగిందన్నారు సినిమాలో నటిస్తూ భారత దేశంలో ఎక్కడ కరాటే పోటీలు నిర్వహించినా తన అమూల్యమైన సమయాన్ని కెటాయిస్తు మార్షల్ ఆర్ట్స్ వైపు విద్యార్థి, యువతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. నేటి యువత రేపటి దేశ భావి పౌరులుగా రాణించాలి అంటే ప్రతి విధ్యార్థి మార్షల్ ఆర్ట్స్ లో కూడా నైపుణ్యత సాధించాల్సిన అవసరం ఉందని సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. సమాజ హితం కోసం తన వంతు కృషి చేస్తున్న సుమన్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సినిమా రంగంలో అనేక మంచి పాత్రల్లో నటించాలని, మార్షల్ ఆర్ట్స్ లో భారత దేశానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు తీసుకురావాలని సంజయ్‌కుమర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కరాటే అకాడమీలో సుమన్ జన్మదిన వేడుకలు నిర్వహించిన నరేందర్‌ను సంజయ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శ్రీనివాస్, గణేష్, నర్సింగ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ కుంటపై సమగ్ర సర్వే చేయండి : హైడ్రా ఎస్పీ అశోక్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 ( మేజర్ న్యూస్): దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ లోని ఉస్మాన్ కుంట, ప్రభుత్వ భూమి కబ్జాలపై సంపూర్ణ సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని హైడ్రా ఎస్పీ అశోక్ ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ బీజేపీ నేతలు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి పిర్యాదుల మేరకు స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం హైడ్రా ఎస్పీ అశోక్ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి వెంకట ప్రణీత్ డెవలపర్స్ నిర్మిస్తున్న ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్కు ను పరిశీలించారు. ఉస్మాన్ సాగర్ ఎఫ్ టి ఎల్, బఫర్ ప్రాంతాలతో పాటు ఉస్మాన్ సాగర్ ఫీడర్ చానల్ ను పరిశీలించారు. ప్రభుత్వ భూమి 204, 214 కబ్జాలపై తహసిల్దార్ మతిన్ ను ప్రశ్నించారు. ఎంత



మేర ప్రభుత్వ భూమి కబ్జా అయ్యిందనే విషయం ప్రశ్నించగా మతీన్ మతిపోయే విధంగా ఆన్సర్ ఇచ్చారు.. కేవలం అరిపణనేలని కొట్టి పారేశారు. ప్రభుత్వ భూమి కబ్జా పై సర్వే చేస్తామని తెలిపారు. ఓ వైపు కబ్జాలు జరుగుతున్నాయి పత్రికల్లో వార్తా కథనాలు వస్తుంటే ఇదేమిటని వెంటనే ప్రభుత్వ భూముల కబ్జా పై సర్వే చేయాలని ఆదేశించారు. ఇక ఉస్మాన్ సాగర్ కుంట ఎఫ్ టి ఎల్, బఫర్,



కుంట కట్ట బఫర్, ఫీడర్ చానల్ బఫర్ పై డీజీ పీ ఎస్ సర్వే చేసి నివేదిక సర్వే చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మతిన్, కమిషనర్ వెంకటేష్ నాయక్, ఇరిగేషన్ డీ ఈ ఈ ఉదయ్ భాస్కర్, ఏ ఈ స్వప్న ఇతరత్రా అధికారులు పాల్గొన్నారు..

# వైదేహినగర్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

## హాజరై ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో నెలకొల్పిన మహా గణనాధుడి ని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు పొందారు. అనంతరం వినాయక మండపం వద్ద నిర్వహించిన నృత్య ప్రదర్శన కార్యక్రమం తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్యగౌడ్, సాంస్కృతిక కార్యదర్శి సురేష్, అదనపు కార్యదర్శి రవీంద్ర, శివరాంప్రసాద్, జంగారెడ్డి, తిరుపతయ్య, రామ్మోహన్, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నవ రాత్రి ఉత్సవాలు

- మూడో రోజు ఘనంగా ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్
- విశేషంగా హాజరైన మహిళా భక్తులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఏర్పాటు చేసిన ఘణనాధుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాధుడి ఆశీస్సులు అందుకున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత సలీమ్ పుట్టినరోజు వేడుక




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సలీమ్ పుట్టినరోజు వేడుక పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు ఆనందోత్సాహాల నడుమ శు క్రవారం ఘనంగా జరుపుకున్నారు. మౌలా లి హనుమాన్ నగర్, ఎస్పీ నగర్, నెహ్రూ నగ ర్ లలో ఆయన కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం మల్కాజిగిరిలోని మిర్జాలగూడ లో గల ఫ్యూచర్ ఫౌండేషన్ లో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాధ శరణాలయమైన ఫ్యూచర్ ఫౌండేషన్ లో ఆయన అక్కడున్న చిన్నారులతో కలిసి పుట్టిన రోజు వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సలీమ్ కేక్ కట్ చేసి, చిన్నారుల కు తినిపించగా వారు, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడున్న చిన్నారులు అందరికి ఒక పూట భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం సలీ మ్ మాట్లాడుతూ అనాధ చిన్నారుల మధ్య తన పుట్టినరోజు వేడుకను జరుపుకోవటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆడం బరాలకు పోయి డబ్బులు వృధా చేయకుం డా పేదలకు ముఖ్యంగా అనాధలకు ఉప యోగపడే విధంగా ఆ డబ్బులను వినియో గిస్తే మంచిగా ఉంటుందన్నారు. పేదలకు సఘవ చేయడంలోనే తనకు నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు అందజేసిన కాంగ్రెస్ నాయకులకు, వివిధ కాలనీల ప్రజల కు సలీమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమాలలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజ న్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీని యర్ నాయకులు వెంకటేష్,ఎల్లం,.నరసింహ, పాండురంగాచారి, మల్లేష్, అజయ్, జగదీష్, సాయి, నెహ్రూ నగర్ ప్రెసిడెంట్ కె.నరసింహ చారి, వైస్ ప్రెసిడెంట్ హబీబ్, రామ్ రెడ్డి , జాన్, సెక్రటరీ ఇస్సాక్, ట్రెజరర్లు విజయ్, బి ఎస్ఎన్ఎల్ విజయ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జాంగిర్, ధనరాజ్, చంటి, నయీమ్, కాలనీ వాసులు పాల్గొన్నారు

# తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న స్టార్ గ్లోబల్ స్కూల్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రముఖ తెలుగు రచయిత, సామాజిక సంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 29ను ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్టార్ గ్లోబల్ స్కూల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు కవులు, రచయితలపై ప్రసంగాలు, కవితలు, పాటలు, వ్యాసాలను ప్రదర్శించారు. తెలుగు భాష యొక్క అందం, ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు చేరవేయడం లక్ష్యంగా స్కూల్ ఈ వేడుకను నిర్వహించింది. ముఖ్యంగా తెలుగుయేతర విద్యార్థులకు తెలుగు నేర్చుకోవడం సులభతరం చేయడానికి ఉపాధ్యాయులు విద్యా బోధనా సహాయాలు మరియు ప్రాజెక్టులను సిద్ధం చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ వసీమున్నిసా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాంతీయ భాషలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం. వాటిని రక్షించడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అన్ని భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలను గౌరవించాలి" అని అన్నారు కార్యక్రమాన్ని విద్యా కోచ్ ఈవెంట్ ఆర్గనైజర్ రక్షంద సమన్వయం చేశారు.

# యువకుల క్రీడా స్పూర్తితో దేశం ముందడుగు వేస్తుంది ఎన్‌సిసి చీఫ్ ఆఫీసర్ గీతా జోసఫ్






మియాపూర్,మేజర్ న్యూస్ : జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్ 7టి బాలికల శాఖ మదీనాగూడ జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ మదీనాగూడ శాఖలో శుక్రవారం విద్యార్థులకు కోకో వాలీబాల్ బాస్కెట్ బాల్ త్రో బాల్ మొదలైన ఆటలను నిర్వహించారు ఆటల పోటీల ద్వారా యువతలోని క్రీడా ప్రతిభ బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడా స్పూర్తి తో శారీరక దారుఢ్య నికి నిత్యం శ్రమ చేయాలని యువత నిరంతర క్రీడా ప్రతిభతో భారత జాతీయ పతాక కీర్తిని ప్రపంచమంతా చాటాలని ఉద్దేశంతో ఈ క్రీడలను నిర్వహించడం జరిగిందని దీనికి సహకరించి ప్రోత్సహిస్తున్న జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యానికి ఎం సి సి క్యాడేట్స్ 7టి బాలికల శాఖ చీఫ్ ఆఫీసర్ గీతా జోసెఫ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## – అంజన్ కుమార్ యాదవ్‌కు నాయి బ్రహ్మణ సంఘం నాయకుల వినతి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. నాయి బ్రహ్మణులు ఎదుర్కుంటున్న సమస్యలకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించే విధంగా కృషి చేయాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయి బ్రహ్మణ సంఘం నేతలు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి ఎంపి అంజన్ కుమార్ యాదవ్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంఘం నేతలతో కలిసి అధ్యక్ష్యులు చంద్రశేఖర్ శుక్రవారం అంజన్ కుమార్ యాదవ్‌ను తన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరిస్తు పరిష్కారం చూపాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం పరిశీలించిన అనంతరం అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నాయి బ్రహ్మణులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెల్లి మీకు అందాల్సిన సౌకర్యాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. కులం మతం అను తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉంటు రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తు విజయానికి ప్రతీ వక్కరు సహాకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయి, కోశాధికారి దత్తు నాయి, సభ్యులు విజయ్ నాయి, సత్తన్న, స్వామి, శివ శంకర్, లక్ష్మణ్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# స్థలం సేకరణకు చర్యలు ప్రారంభించాం

## – ముస్లీంలకు మంత్రి వివేక్ వెంకట స్వామి భరోసా

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎంతో కాలంగా మీరు ఎదుర్కుటున్న గ్రేవ్ యార్డ్ ఏర్పాటు సమస్యకు పరిష్కారం చూపాలన్న తలంపుతో స్థలం సేకరణకు చర్యలు ప్రారంభించామని రహ్మత్‌నగర్ డివిజన్ గ్రేవ్ యార్డ్ కమిటీ నేతలకు, మస్లీంలకు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి భరోసా కల్పించారు. డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్‌నగర్‌లో గల మల్టీ లెవల్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగూణంగా కబ్రిస్తాన్ సౌకర్యం లేకపోవడంతో 18 బస్తీల ముస్లీం కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. పీజేఆర్ కృషి ఫలితంగా గ్రేవ్ యార్డ్ ఏర్పాటు అయినా ఆ నాటి పరిస్థితులు వేరు. ప్రస్తుతం ముస్లీములు ఎదుర్కుంటున్న తీవ్రమైన సమస్య కబ్రిస్తాన్ లేకపోవడం. ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి సాధ్యమైనంత త్వరలో గ్రేవ్ యార్డ్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మత పెద్దలు, కబ్రిస్తాన్ అభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రిని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ ప్రజా నాయకులు పీజేఆర్ అనంతరం ఏర్పాటు అయిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరుకు క్లాస్ అయినా ఇక్కడ నివసించేదంతా పేద మధ్య తరగతి ప్రజలు ఈ విషయం గ్రహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఈ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేయాలన్న సంకల్పముతో ప్రతీ డివిజన్‌లో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నాం. రహ్మత్‌నగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి 20 కోట్లు కేయించడం దీనికి నిదర్శనం. మీ



న్యాయమైన కోరికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుక వెల్లిన వెంటనే స్థలం సేకరణకు ఉన్న అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో రోడ్లు, నీరు, పార్కింగ్ లాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండ ఉండాలన్న ఆలోచనతో కబ్రిస్తాన్ ఏర్పాటుకు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా ఉంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతీ వక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్లు మాల్ రెడ్డి రామ్ రెడ్డి, ఉబేదుల్లా కోత్వాల్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్ధి మహమ్మద్ అజారుద్దీన్, స్థానిక కార్పొరేటర్ సీఎన్. రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, కబ్రిస్తాన్ అభివృద్ధి కమిటీ సదర్ మన్నాన్, సభ్యులు ముఖరం, ఖాదర్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పురానీహవేలీలోని సి.పి. కార్యాలయంలో సౌత్ జోన్ పోలీసులతోకల్సి సమీక్షా సమావేశం నిర్వహించిన సిటీ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ పురానీహవేలీలోని నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో సౌత్ జోన్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ ఈ సమావేశంలో ప్రత్యేకంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోల్సిన భద్రతా చర్యలు,పోలీసు బందోబస్తుపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం సి.పి. సి.వి. ఆనంద్ మాట్లాడుతూ గతంలో గణేష్ నిమజ్జనం సమయంలో జరిగిన లోటుపాట్ల గురించి సమావేశంలో ప్రత్యేకంగా చర్చించడం జరిగిందన్నారు. మిలాద్ -ఉన్ నబీ పండుగకూడా ఉన్నందున శాంతిభద్రతల విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై చర్చించామని,గణేష్ విగ్రహాలను నిమజ్జనంకోసం త్వరగా తరలించేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికపై చర్చించామన్నారు. అందరు పోలీసు అధికార,సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని, గణేష్ నిమజ్జనంను శాంతియుత వాతావరణంలో ముగిసేవిధంగా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను సూచించారు. ఈ సమావేశంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి.కె. అపూర్వరావు,ట్రాఫిక్ డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ అధికారులు,సౌత్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు.

### 69వ ఎస్ఏఎఫ్. అమీర్‌పేట్ మండలం అండర్-14-17 బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ ఫైనల్ పోటీల ఫలితాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏర్రగడ్డలోని సెయింట్ థెరిసా హైస్కూల్ ప్రాంగణంలో ఈనెల 28వ తేదినుంచి 30వ తేదివరకు నిర్వహిస్తున్న 69వ ఎస్.ఏ.ఎఫ్. అమీర్‌పేట్ మండలం అండర్-14,అండర్-17 బాల,బాలికల కబడ్డీ ఫోటీలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ సరళ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ.వో. విష్ణువర్ధన్‌రెడ్డి,ఎస్.జి.ఎఫ్. హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రెటరి శ్రీదేవి,అమీర్‌పేట్ మండల ఆర్గనైజర్,ఎస్.ఏ.,పి.డి. ఏ. సాయిలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలో ఫైనల్‌కు చేరిన వారిలో అండర్-14 బాయ్స్ విభాగం పోటీలో మొదటి స్థానంలో సనత్‌నగర్ టి.ఎం.ఆర్.ఎస్.బాలురు,రెండో స్థానంలో జి.హెచ్.ఎస్.అమీర్‌పేట్,మూడో స్థానంలో ఎం.జె.పి.టి.బి.సి .డబ్ల్యుఆర్.ఎస్ .బాలురు ఫైనల్ పోటీలకు చేరారు. అదేవిధంగా అండర్-17 బాయ్స్ విభాగంలో మొదటి స్థానంను సనత్‌నగర్ టిఎం.ఆర్ఎస్.రెండో స్థానంను ప్రతిభ హైస్కూల్,మూడో స్థానంలో ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యు.ఆర్.ఎస్. బాలురులు ఫైనల్‌కు చేరారు. అంతేగాక అండర్-17 బాలికల పోటీలో మొదటి స్థానంలో సిస్టర్ నివేదికత స్కూల్,రెండో స్థానంలో సనత్‌నగర్ టి.ఎం.ఆర్.ఎస్.మూడో స్థానంలో ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యు.ఆర్.ఈ.ఎస్.బాలికలు పోటీలో నిలిచారు. డే-1 కబడ్డీ పోటీలను అండర్-14 -అండర్-17 బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీలను,డే -2 పోటీల్లో ఖోఖో పోటీలను అండర్-14, అండర్-17 బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీలను నిర్వహించి, ఈనెల 30వ తేదిన చివరి పోటీల్లో నెగ్గిన వారికి బహుమతల ప్రధాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



శ్రీ శ్రీ శ్రీ కృష్ణ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏ బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో కొలువైన సూర్య తెజో వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమం లో కమిటీ నిర్వహకులు ఆర్. వేణు గోపాల్, దండు బోయిన శ్యామ్ ఘంగాధర్ రావు, శాసనాల ఘలయ్య, వడ్ల కొండ కనకయ్య గౌడ్, నరేంద్రుల అమర్ గుప్తా, ప్రసాద్ రాజు, చీటీ బాబు, జానకి రాం తదితరులు పాల్గొన్నారు.